


ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

# వరంగల్

శనివారం 2-08-2025 పేజీలు : 9


**వరంగల్:**

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలక వర్గాలకు పొడిగించిన పదవీ కాలం ఈ నెల 14వ నాటికి ముగియనున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్నికల ప్రక్రియ చేపట్టక పోగా, పాలక వర్గాల పదవీ కాలాన్ని మరో ఆరు మాసాలు పొడిగిస్తారా, ప్రత్యేక అధికారుల పాలన తీసుక వస్తారా అనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఏడాది న్నర క్రితం గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం, ఏడాది క్రితం మండల, జిల్లా పరిషత్ పాలక వర్గాల పదవీ కాలం ముగియగా, ఆరు మాసాల క్రితం మున్సిపాలిటీల పాలక వర్గాల పదవీ కాలం ముగిసిన విషయం తెలిసిందే. వీటన్నింటికీ ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఫిబ్రవరి 14 తేదీతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలం ముగిసింది. అయితే ప్రభుత్వం సహకార సంఘాల్లో ప్రత్యేక అధికారుల పాలన తీసుక రాకుండా, పాలక వర్గాల పదవీ కాలాన్ని ఆరు మాసాలు పొడిగించింది. ఆ గడువు ఈ నెల 15వ తేదీతో ముగియనున్నది. సంఘాల్లో రైతులు సభ్యులుగా ఉన్నారు. ఈ సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతోపాటు దీర్ఘకాలిక, బంగారం తాకట్టు, వాహన, ఇతర రుణాలు అందజేస్తున్నారు. అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల విక్రయాలు చేపడుతున్నారు.




# పదవీకాలం పొడిగింపా.. ప్రత్యేక పాలన..

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 01:

గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆరోగ్య కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముకాముఖి మాట్లాడారు.

మిగతా 9లో...



## “గుర్రం” బండి మీద సవారి చేస్తూ.. ”అలకుంట” మీదుగా టెక్స్టైల్ కీ వెళ్తున్న మొరం.

-2వ రోజు మొరం దందా కొనసాగుతున్న పట్టించుకొని అధికారులు

-పర్మిషన్ గోరంత..తీసేది కొండంత..!

-కేనాల్ మట్టిని కాపాడి సంపద పెంచాలని స్థానిక ప్రజల డిమాండ్

-వనరులు వృక్ష సంపద కనుమరుగవుతున్న అధికారులు పట్టించుకోరా..?

-రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులు స్పందించి అక్రమ మొరం వ్యాపారులను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలి

మిగతా 4లో...

## బాధిత కుటుంబానికి సిరికొండ పరామర్శ



**టేకుమట్ల ఆగస్టు 01 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన తిప్పనవేణి పోషాలు ఇటీవల ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి సహకారంతో నిమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ చేసుకొని ఆరోగ్యంతో ఇంటికి రాగా,శుక్రవారం ఎమ్మెల్సీ శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, పోశాలు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారుఈ సందర్భంగా పోశాలు కుటుంబ సభ్యులు,ఆపరేషన్ కోసం ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయం అందించడం పట్ల మధుసూదనాచారికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఉద్యమకారులు, అభిమానులు,ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మీపాలనలో టేకుమట్ల మండల కేంద్రంగా ఏర్పడడంతో పాటు అనేక గ్రామపంచాయతీల నుంచి వేల కోట్లతో అభివృద్ధిచేశారని,ప్రస్తుతంరాజకీయనాయకులుల్లబ్ధి పొందుతున్నారు.తప్ప గ్రామాల అభివృద్ధి చెందడం లేదని, అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని మళ్లీ మీరే రావాలని,మీరు వస్తేనే భూపాలపల్లి అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందని కోరారు.ఈసందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ,ఎవరు అధైర్య పడవద్దని, రాబోయేది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వమేనని నేను నియోజకవర్గాన్ని వదిలిపెట్టేది లేదని ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా కల్పించారు.కార్యకర్తలు,ఉద్యమకారులు జండా కోసమే పని చేయాలనిపిలుపునిచ్చారు.వారి వెంట బిఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొడ్డు సదానందం,టౌన్ ప్రెసిడెంట్ నిమ్మల స్వామి,సీనియర్ ఉద్యమ నాయకుడు ఆకోజు వరదచారి, బొల్లు రమణారెడ్డి, గట్టు రవి,మాదారపు కుమారస్వామి,అభి రాజు,సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య,శాస్త్రాల తిరుపతి,ప్రభాకర్ రావు యువజన నాయకులు తోట సాగర్,జక్కులకిరణ్,రంజిత్,గురుకుంట్లకిరణ్ కుమార్, మల్లికార్జున్,అచ్చ లచ్చయ్య,తుమ్మల నాగరాజు, ఎల్లస్వామి,ప్రభాకర్,బందెల శీను,నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, అటవీభూ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** జిల్లాలో రెవెన్యూ అటవీ భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ఐడిఓసి కార్యాలయంలోరెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.



కాటారం, మలహర్, మహాదేవపూర్, మహాముత్తారం అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఎస్టిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న జరిగే వెంకటాపురం మండల బంద్ ను జయప్రదం చేయండి

- వెంకటాపురం-చర్ల మార్గాన్ని 100 కోట్లతో నిర్మించాలి
- ఆగస్టు2న నిరసన 4న రాస్తారోకో
- ప్రజారక్షణకై సిపిఎం పోరాటానికి మద్దతు తెలపండి
- మండల ప్రజలకు పిలుపునిచ్చిన ఎర్రజెండా నాయకులు



**వెంకటాపురం ఆగస్టు 01 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం నుండి యాకన్నగూడెం వరకు పొడైన రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6న జరిగే మండల బంద్ కు మండల ప్రజలందరూ సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు పిలుపునిచ్చారు.శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మండల వ్యాప్తంగా నడుస్తున్న ఇసుక క్వారీల వద్దకు ప్రతిరోజు వస్తున్న వేలాది ఇసుక లారీల వల్ల వెంకటాపురం-యాకన్నగూడెం మధ్య ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని,ప్రజల అవసరాలకు వాహనాలు రాకపోకలకు తీవ్ర ఆటంకంగా మారిందని అన్నారు.రహదారి పొడవున పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో అమాయక ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణాలు కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికార,ప్రతిపక్ష నాయకులు ఇసుక కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి,కోట్ల రూపాయల లాభాల కోసం ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని విమర్శించారు.మండల ప్రజలు అనేక ఏళ్లగా పోరాడి సాధించుకున్న రహదారి సౌకర్యాన్ని వీళ్ళు సర్వనాశనం చేస్తున్నారని,ఈ విధ్వంసాన్ని అడ్డుకోవలసిన ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి రహదారులు ధ్వంసం కావడానికి కారణమైందని ఆరోపించారు.గడిచిన రెండు నెలలుగా ఆర్టీసీ బస్సులు మండలంలో నడవడం లేదని సిపిఎం పార్టీ ఆందోళన,పోరాట కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం కానీ,ఆర్టీసీ అధికారులు గాని పట్టించుకున్న దాఖలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై ఆందోళన చేసినప్పుడల్లా,గోతులు పూడ్చి చేతులు దులుపుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంకటాపురం,చర్ల మార్గాన్ని 100 కోట్లతో నిర్మించాలని అన్నారు.2022 ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల మరమ్మతుకు ముందుగా 11 కోట్లు కేటాయించి సంవత్సరం గడిచాక ఇదే రోడ్డకు కేవలం 11 కిలోమీటర్ల రోడ్డు మరమ్మతులకు 23 కోట్ల రూపాయలు కేటాయించి ఆ పార్టీకి చెందిన వ్యక్తికే కాంట్రాక్టు కట్టబెట్టిందని ఆరోపించారు.23 కోట్లు కాంట్రాక్టర్,ఇంజనీరింగ్ అధికారుల జేబులు నింపుకోవడానికి పనికొచ్చాయి తప్ప రోడ్ల నిర్మాణం సక్రమమైన పద్ధతిలో జరగలేదని ఆరోపించారు.గత పాలకుల కంటే మేమేమి తక్కువా అన్నట్లుగా ఇప్పుడున్న కాంగ్రెస్,ప్రజా ప్రతినిధులు అదే దోపిడీ దందా కొనసాగిస్తున్నారని అన్నారు.యాకన్న గూడెం వద్దనున్న రాళ్లవాగు బ్రిడ్జి కూలిపోయి భద్రాచలం నుండి వెంకటాపురానికి రాకపోకలు నిలిచిపోయి నెలలు గడుస్తున్న మన నియోజకవర్గ ఎమ్మెల్యే,ఎంపీలకుచీమకుట్టినట్లుగాలేదనివిమర్శించారు.రహదార ల పునర్ నిర్మాణం కోసం,ప్రజల ప్రాణాలు కాపాడటం కోసం సిపిఎం పార్టీ ఆగస్టు 2 శనివారం నిరసన,4న రాస్తారోకో,6న మండల బంద్ కోసం తలపెట్టిన పోరాటాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని,విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులువంకరాములు,కుమ్మరిశీను,కట్ల నరసింహాచారి,మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ,గొంది రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్లో వసతులను కల్పించాలి

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి.**

**వరంగల్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి**



**చిట్యాల(ప్రజాజ్యోతి)ఆగస్టు 01:** లమండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు ప్రభుత్వ మోడల్ బాల, బాలికల విద్యాలయాలను సందర్శించి విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.ఇటీవల గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ సంఘటనల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శు క్రవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను ప్రభుత్వం మోడల్ పాఠశాలలను. సందర్శించారు. కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు ప్లే గ్రౌండ్ అవసరం ఉన్నట్లు తెలిపారు. మోడల్ స్కూల్లో పరిసరాలు మొత్తం పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని అన్నారు. టాయిలెట్స్ రోజులతరబడి శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజలుతున్నాయని, అదే విధంగా మాకు చదువుకోవడానికి స్టడీ రూమ్, ఆడుకోవడానికి ఆటస్థలం, విద్యుత్ సరిగ్గా రావడం లేదని మాకు సరైన కరెంట్, చుట్టుప్రక్కల అపరిశుభ్రంగా ఉండటంతో దోమలు ఎక్కువగా వస్తున్నాయి అని అందుకు మెస్ డోర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా నీటిని అందించాలని, వారికి హాట్ వాటర్ కొరకు సోలార్ గ్రీజర్,సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటి వరకు కోస్మోటిక్ బిల్లు రాలేదని వాటిని కూడా త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో సీటు సాధించిన అశ్వితను

**-అభినందించి ఆర్థిక సహాయం -టి పి సి సి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి**

**రాయపర్తి ఆగస్టు 1 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన గారె కమలాకర్–వసుమతి దంపతుల కుమార్తె గారె అశ్విత,ఇటీవల హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో సీట్ సాధించిన సందర్భంగా శుక్రవారం చిన్నారి అశ్విత ను అభినందించి,ఆర్థిక సహాయం అందించి శు భాకాంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఆయన వెంటరాయపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్ మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాయపర్తి పట్టణ తాజా మాజీ ఉపసర్పంచ్ ఎండి మహమూద్ మండల నాయకులు ఎండి నయీమ్ రాయపర్తి



పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీరాని ప్రవీణ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టండి

**-రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి) :** సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శు క్రవారం పెంబర్తి జిపి ఆవరణలో ఉన్న సబ్ సెంటర్ ని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి, సిబ్బంది రిజిస్టర్ ని మందుల నిలువలని పరిశీలించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కింద ఉన్న లక్ష్యం ఎంత. ఇప్పటివరకు ఎంతమంది స్క్రీనింగ్ చేశారు. ఎంతమందికి ఎక్స్రే లు చేశారు అని మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ఓపి నమోదు అవుతుంది, ఇప్పటివరకు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య లాంటి కేసులను ఏమైనా గుర్తించారా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనగాం పట్టణంలోని హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ తనిఖీ చేసి స్టాకు వివరాలను ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను షాప్ యజమాని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉన్న ఎకరాలను బట్టి యూరియా అమ్మాలని అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియాను అమ్మకూడదన్నారు. అధిక ధరకు విక్రయిస్తే



చర్యలు తప్పవని రైతులను ఇబ్బంది పెట్టొద్దని, ఏ రోజు ఎంతమంది రైతులకు అమ్ముతున్నారో స్పష్టంగా వివరాలను నమోదు చేయాలన్నారు. జనగామ పట్టణ సుందరీకరణ లో భాగంగా హైదరాబాద్ రోడ్డు వైపు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను, రెండో వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో ఇసుక, మొరం తదితర అంశాలలో ఏమైన ఇబ్బంది ఎదురవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు.

# బాలల హక్కులను కాపాడడం అందరి బాధ్యత

**-తహశీల్దార్ నాగరాజు.**

**బయ్యారం,ఆగస్టు 1. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మండల రెవెన్యూ అధికారి నాగరాజు మాట్లాడుతూ బయ్యారం మండలంలో ప్రతి



ఒక్కరి బాధ్యత అని అందరూ బాలల హక్కులపై చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని బయ్యారం మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలం గా మార్చడానికి అందరూ గ్రామపంచాయతీలో బాల్య వివాహాలు జరగకుండా అన్ని శాఖల అధికారులు,ప్రజలు అవగాహన కలిగి ఉండాలని,బాలల పట్ల వివక్ష చూపకూడదని తెలియజేశారు.ప్రతిగ్రామంలోస్కూల్ వదిలివేయబడ్డపిల్లలనుగుర్తి ంచి పాఠశాలలో చేర్పించాలని,అలాగే మండలంలోని ఇటుక బట్టిలోబాలకార్మికులుపనిచేయకుండాచర్యలుతీసుకుంటామనితెలి యజేశారు.అబార్షన్లుజరగకుండా,అక్రమ దత్తత జరగకుండా అవగాహన కల్పించాలని, బాలల హక్కులను రక్షించడం ప్రతి సహకరించాలని కోరారు.ఈ సమావేశానికి బయ్యారం మండల అధికారులు,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దేవేంద్ర చారి,ఎంపిఓ చంద్ర మోహన్ బయ్యారం పీహెచ్సి డాక్టర్ విజయ్ కుమార్,బాలల సంరక్షణ అధికారి బొలగాని నరేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి,సుభద్ర,పుష్పవతి, చైల్డ్ కోఆర్డినేటర్ వెంకటేష్, కౌన్సిలర్ రమేష్ ,సాయి,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధిడి.వెంకటేశ్వర్లు,ప్రభుత్వఉపాధ్యాయురాలు, బాలికలు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రైటింగ్ టేబుల్స్ అందించిన చల్లా ప్రవీణ్ రెడ్డి స్పందన దంపతులు

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 01 (ప్రజాజ్యోతి) ::** కొడకండ్ల మండలంలోని హక్యతండ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 23 మంది విద్యార్థులకు చల్లా ప్రవీణ్ రెడ్డి స్పందన దంపతులు విద్యార్థులు రైటింగ్ చేసుకోవటానికి ఉపయోగించే 5000 రూపాయల విలువ గల టేబుళ్లను శు క్రవారం విద్యార్థులకు అందించారు.



ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీ వన్య, సిఆర్పి జ్ఞానానందం పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా రవీంద్రనాథ్ బాధ్యతలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎంపీడీవోగా ఏ. రవీంద్రనాథ్ శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శిలు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో స్వాగతం పలికినారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ ప్రసాద్, ఏపీఓ సునీత, వివిధ గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల మండల అధ్యక్షుని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల ఆగస్టు 01 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలం నూతన వికలాంగుల అధ్యక్షుడు అమ్ముల కుమారస్వామిని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ శుక్రవారం ఘనంగా శాలువతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండల వికలాంగుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేయాలని ఆయన కోరారు.వికలాంగుల మండల అధ్యక్షుడు అమ్ముల కుమారస్వామి మాట్లాడుతూమండలంలోని వికలాంగుల అందరికీ సంక్షేమ పథకాలను అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.తనను సన్మానించిన జిల్లా నాయకులకు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం,మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్,ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య,మండలకోశాధికారి,శాస్త్రాలకిరణ్,బోయినమధుకర్,కుమార్, పోశాలు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**రాయపర్తి ఆగస్ట్ 01 ప్రజా జ్యోతి:**పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీ పీ సీ సీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలోనీ ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.అర్హులైన పేదవారి సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా రాయపర్తి పట్టణానికి చెందిన ఎండి రహీమా బేగం మరియు మచ్చ శోభరాణి లకు మంజూరైన ప్రజాపాలన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమం రాయపర్తి పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేష్ ఆధ్వర్యంలో పాల్గొన్న మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అఫ్రోజ్ ఖాన్ తాజా మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు%ద%తాజా మాజీ రాయపర్తి పట్టణ ఉపసర్పంచ్ ఎండి మహమూద్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఎండి నయీమ్ లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# "గుర్రం" బండి మీద సవారి చేస్తూ.."అలకుంట" మీదుగా టెక్స్టైల్ కీ వెళ్తున్న మొరం.

**-2వ రోజు మొరం దందా కొనసాగుతున్న పట్టించుకొని అధికారులు**

**-పర్మిషన్ గోరంత..తీసేది కొండంత..!**

**-కేనాల్ మట్టిని కాపాడి సంపద పెంచాలని స్థానిక ప్రజల డిమాండ్**

**-వనరులు వృక్ష సంపద కనుమరుగవుతున్న అధికారులు పట్టించుకోరా..?**

**-రెవెన్యూ మైనింగ్ శాఖల అధికారులు స్పందించి అక్రమ మొరం వ్యాపారులను కట్టడి చేసి చర్యలు తీసుకోవాలి సంగెం మండల ప్రజల డిమాండ్**



**సంగెం,ఆగస్టు 01(ప్రజాజ్యోతి):** మండల వ్యాప్తంగా అడ్డు అదుపు లేకుండా మట్టి దందా కొనసాగుతుంది.ముఖ్యంగా కెనాలి మట్టి అక్రమంగా తరలింపు సాగిపోతోంది. ఎవరు ప్రశ్నించినా.. అడ్డుకున్నా అగేది లేదన్నటుగా యథేచ్ఛగా పెద ఎత్తున జరుగుతోంది. మండలంలోని అన్ని గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినా క్షేత్రసాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. రెండు మండలాల శివారు ప్రాంతాలో ఉదయం నుండి సాయంత్రం వరకు మటి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మటే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి కోట రూపాయల ఆదాయం తెచ్చి పెడుతుంది. ఇంత తతంగం నడుసున్నా ఈ మటి అక్రమ రవాణా పై అసలు ఏ శాఖకు అడుకట్ట వేసే అధికారం ఉందనే సందేహం కలుగుతుంది.టిప్పర ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి. వివరాల్లోకి వెళితే..సంగెం మండలంలోని నార్లవాయి గ్రామ శివారులొని ఎస్సారెస్పీ కెనాల్ మొరం,మట్టి తవ్వకాలకు అడ్డా అదుపు లేకుండా పోతోంది.కేనాల్ పై ఎక్కడ మొరం కనిపించినా పర్మిషన్ల పేరుతో రేయింబవాళ్ళు మాయం చేస్తున్నారు.చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలకు అంతే లేకుండా పోతోంది.అధికారులకు మామూళ్లు ముట్టజెప్పుతుండడంతో పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినబడుతున్నాయి.కెనాల్ పై మొరం కనపడిన వారం తిరిగి చూసేసరికి మాయం చేస్తున్నారు.అక్రమంగా మట్టిని తరలిస్తుండగా,వీరిని పట్టుకోకుండా ఉండేందుకు సంగెం మండలానికి చెందిన అధికార పార్టీలోని నాయకులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం..మొరం మాఫియాతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు సైతం లాభపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.మొరం మాఫియా ఆగడాలు మితిమీరడంతో వనరులు,వృక్ష సంపద కనుమరుగవుతున్నది.కెనాల్ ప్రక్కకు ఉన్న పెద్ద పెద్ద చెట్లను జేసీబీలు హితాచీలు పెకిలించి మరీ మొరం తవ్వకాలు చేపడుతున్నారు.మట్టిని తరలించే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులపై ఒత్తిడి తెస్తూ అధికారులకు నెలవారిగా మాముళ్లు ఫిక్స్ చేసినట్లు గుసగుసలు వినబడుతున్నాయి.రాత్రి కొన్ని టిప్పర్లు సంగెం మండల కేంద్రంలో ఉన్న ఒక ప్రైవేట్ బంకులో ఉంచి,ఉదయం కాగానే తమ అక్రమ మట్టి వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు.ప్రతినిత్యం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మొరం మాఫియా టిప్పర్లు సగటున ఒక్క రోజుకు 100కి పైగా ట్రిప్పుల మోరాన్ని తరలిస్తున్నారని సమాచారం..అక్కడ ఉన్న స్థానికులకు నేతల పేర్లు చెప్పడంతో అక్రమ మొరం వ్యాపారం పై ఫిర్యాదులు రావడం లేదు.అక్రమ మొరం వ్యాపారం జరిగేందుకు పై నుండి కింది స్థాయి వరకు బలమైన వ్యక్తుల అండదండలు ఉన్నాయని తెలుస్తుంది.రెవెన్యూ చట్టాలు అక్రమ మొరం మాఫియాకు వర్తించినట్టు ఉన్నాయి.ప్రతిరోజు మట్టి రవాణా జోరుగా సాగుతూనే ఉంది.**స్థానికులకు బెదిరింపులు..**నార్లవాయి శివారులో ఉన్న కెనాలి కాలువ మట్టిని అక్రమ దందా యథేచ్ఛగా సాగుతుంది.అడిగేవారు లేకపోవడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.ప్రశ్నించిన స్థానికులను అనుమతిఉందంటూ అదరగొడుతున్నారు.పగటి వేళల్లో లారీల ద్వారా మట్టి తరలింపు క్రమంలో దుమ్ము దూళి వల్ల గ్రామంలో ప్రశాంతతకోల్పోతున్నాయి.అధికారులకు ఫిర్యాదు చేసినా అటు వైపు కన్నెత్తి చూడటం లేదు.ఇదే అదనుగాఅక్రమార్కులు కోట్ల రూపాయల విలువచేసే మట్టిని ఖాళీ చేస్తున్నారు.దీంతో దందా నడిపిస్తున్నదెవరు ..?అడ్డుకట్ట వేసే శాఖ ఎవరిది ..? ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నా పట్టించుకునే నాథుడే లేడా అనే సందేహాలు ప్రజలలోసర్వత్రా వ్యక్తమవుతున్నాయి.ధ్రువపత్రం **చూపిస్తూ అనుమతులకు విరుద్ధంగా..!**కెనాల్ కాలువ మట్టిని యథేచ్ఛగా కొద్దిమంది కనుసైగల్లో అక్రమ మట్టి రవాణాకు ఆజ్యం పోస్తుంది.కాల్వకు ఇరువైపులా ఉన్నటువంటి మట్టిని ఎత్తుకుపోయే వారికే కోట్ల రూపాయల ఆదాయం కలుగుతుంది.ఈ అక్రమ రవాణా పై ఒక శాఖ పేరు చెప్తే మరో శాఖ పేరుతో తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి తప్ప ఎవరు కూడా అడ్డుకట్ట వేసిన దాఖలాలు కనిపించడం లేవంటూ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.అనుమతులు ఇరిగేషన్ శాఖ నుంచి అనుమతులు పొందినట్లు ఒక ధ్రువపత్రం చూపిస్తూ అనుమతులకు విరుద్ధంగా పగటి పూట లారీలతో అక్రమ మట్టి రవాణా జరుగుతుంది.భవిష్యత్ తరానికి అత్యవసరం ఏర్పడితే ఈ మట్టి కనుచూపుమేరా కూడా కనబడకుండా పోతుంది అంటున్నారు రైతులు.మా గ్రామం నుండి మట్టి సరఫరా చేస్తూ లక్షల కోట్లు సంపాదిస్తున్నారు.మా గ్రామాలకు ఉపయోగపడితే తప్ప ఇతరులకు ఎందుకు అనుమతులు ఇస్తున్నారు అంటూ అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.**ముమ్మిడివరం నుండి చింతలపల్లి రోడ్లు చిందర వందర..**అధిక బరువుతో కూడినటువంటి టిప్పర్లు అక్రమ మట్టి రవాణా చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ చిందరవందరగా అవడంతో గ్రామస్తులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నెల క్రితం పోసిన బీటీ రోడ్డు ఇప్పుడే పాడవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం సాయంత్రం పూట రైతులు వెళ్లే మార్గాల నుండి పెద్ద పెద్ద టిప్పర్లు రవాణా చేయడంతో అసలే నాణ్యత లేనటువంటి బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిపోతున్నాయి.చిన్న చిన్న మోరీలు కూడా పగుళ్లు పట్టి ఎప్పుడు పడిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా ఈ అధిక బరువుతో వెళ్లినటువంటి టిప్పర్లను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.**చర్యలు చేపట్టే శాఖ ఏది..?**అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణా పై చర్యలు చేపట్టే శాఖ ఏదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కెనాలి కాలువకు సంబంధించిన ఇరిగేషన్ శాఖ అధికార యంత్రాంగం అనుమతులు ఇస్తున్నప్పటికీ ఒకవైపు పలుమార్లు పోలీస్ శాఖ పలుమార్లు రెవెన్యూ శాఖ టిప్పర్లను పట్టుకుని సీజ్ చేసిన దాఖలాలు కూడా లేవు.కానీ కొన్ని సమయాల్లో మాత్రం ఈ మూడు శాఖలకు సంబంధించిన అధికార యంత్రం నిమ్మకుండి పోవడానికి కారణం ఏంటిదో తెలియడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మట్టి మాఫియాను అరికట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు



## ఆర్థిక సహాయం చేసినసామాజిక సేవ యూత్



**మహాముత్తారం,ఆగస్టు 1. ప్రజాజ్యోతి:** యామనపల్లికి చెందిన కుందారపు నర్సయ్య లక్ష్మీ కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.విషయం తెలుసుకున్న సామాజిక సేవ యూత్ సభ్యులు శుక్రవారం కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో సామాజిక సేవ యూత్ అధ్యక్షుడు రత్నం లక్ష్మణ స్వామి జనగాం రాజరామ్ జాడి తరుణ్ జాడి మంజునాథ్ రత్నం రఘు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాల సభ్యులను పరామర్శించిన సిరికొండ



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 1:** మండలంలోని తిరుమలాపూర్ చల్లగరిగ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. తిరుమలాపూర్ గ్రామంలో మృతి చెందిన కంచు చంద్రమ్మ పెండ్లి రవి మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి వారిని ఓదార్చారు అనంతరం ఆర్థిక సాయం అందించి చల్లగరిగ గ్రామంలో మృతి చెందిన నోముల మొగిలి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు అనంతరం అదే గ్రామంలో ఇటీవల ప్రమాదానికి జూలై వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన మామిడి ఐలయ్యను ఆత్మీయంగా పరామర్శించి ధైర్యం చెప్పారు ఇబ్బందులు అయితే సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా మండల నాయకులు చింతల రమేష్ కన్నబోయిన అశోక్ నోముల నాగరాజు చంద్రమౌళి కోడెల రాజమల్లు ఉప్పుల కిరణ్ రాయిని శ్రీకాంత్ కానుగుల కొమురయ్య చేరాల సదానందం పెల్లి ఆదిరెడ్డి నల్ల నవీన్ అల్లిపాయ చీరాల సదానందం పూర్వరాజు గుణగాని సదయ్య పోతగంటి వెంకన్న ఆవుల శ్రీను లంకల రాజిరెడ్డి గోపు బిక్షపతి సదానందం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో పంచాయితీ కార్మికుడి మృతి



**వెంకటాపురం,ఆగస్టు 01(ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన మడకం విజయ్(42) బీసీ మర్రిగూడెం గ్రామపంచాయతీలో ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్నాడు.విధి నిర్వహణలో భాగంగా శు క్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో శాంతినగర్ లోని ప్రభుత్వ ఎంపీపీ స్కూల్ లో సీలింగ్ ఫ్యాన్ ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు.వెంటనే అతడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ పరిశీలించి కరెంట్ షాక్ కు గురైన విజయ్ అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.మృతుడి భార్య మడకం భాగ్యలక్ష్మి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు పత్రికలకు తెలిపారు.విజయ్ మృతి చెందాడన్న వార్త తెలవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.గ్రామస్తులు,స్థానికులు మృతుడుని కడసారి చూడడానికి పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రికి తరలివచ్చారు.

# గిరిజన ఇసుక సొసైటీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి



**వెంకటాపురం,ఆగస్టు 01(ప్రజాజ్యోతి):** గిరిజన ఇసుక క్వారీ సొసైటీల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సొసైటీల కమిటీ సభ్యులు శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా మహిళా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ..ఏజెన్సీ గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా వెనుకబడిన ఆదివాసీలను ఆర్థికంగా బలోపేతం చేయడం కొరకు గిరిజన మహిళా సంఘాల ద్వారా సొసైటీలను ఏర్పాటు చేసి గోదావరిలో ఇసుకను వెలికితీసి రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మకాలు జరిపే విధంగా నూతన ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చింది.దీంతో ఏజెన్సీ గిరిజనులు ఉత్సాహంతో సొసైటీలను ఏర్పాటు చేసుకొని అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను ఏర్పాటు చేసుకున్నారు.ఒక్కో సొసైటీలో సుమారు 2వందల నుండి, ఎనిమిది వందల వరకు సభ్యులుగా ఉంటూ స్థానికంగా ఉన్న గిరిజన చట్టాలను,గ్రామపంచాయతీ తీర్మానాలు వంటి నిబంధనలకు లోబడి ఇసుకను రాష్ట్ర ప్రభుత్వ అవసరాలు(గృహ,గృహేతర,ఇతర ప్రభుత్వ పథకాలు)తీరుస్తూ ఉంటాయి.దీనికి ఒక్కో క్యూబిక్ మీటర్ ఇసుకకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 220 చెల్లించాలి.కానీ ఆ సొమ్ము బిల్లుల రూపంలో వస్తేనే గిరిజన సొసైటీల మనుగడ సాగుతుంది.ఇక్కడ పని చేసే దినసరి కూలీలు,ట్రాక్టర్లు వాటి వ్యాయాలు అన్ని ఖర్చులు సొసైటీ సభ్యులే భరించాలి.ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.220 లోనే అన్ని లెక్కలు చూసుకోవాలి.అలాంటిది 2020 నుండి,2024 వరకు సొసైటీలకు ఎలాంటి చెల్లింపులు జరగలేదు.దీంతో ఆర్థిక భారం పడి సొసైటీలు నడపలేని పరిస్థితిలో ప్రభుత్వానికి ఇసుకను అందించలేని స్థితిలో గిరిజన సొసైటీలు కొట్టుమిట్టాడుతున్నాయి.ప్రభుత్వ అవసరాలకు తగినంత ఇసుకను అందిస్తున్నా, బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా మా గిరిజన సొసైటీలపై దయతో వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పత్రికల ద్వారా ముఖ్యమంత్రిని వేడుకున్నారు.

# కామ్రేడ్ బానోత్ జేత్రామ్ కు విప్లవ జోహార్లు

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ.**

**మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు.**



**బయ్యారం,ఆగస్టు 1. ప్రజా జ్యోతిః** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చౌక్లా తండ పార్టీ శాఖ సభ్యుడు కామ్రేడ్ బానోత్ జేత్రామ్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ అనారోగ్యానికి గురై గురువారం రాత్రి హైదరాబాదులోని నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందాడు.కామ్రేడ్ జేత్రామ్ మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ శుక్రవారం కామ్రేడ్ బానోతు జేత్రామ్ మృతదేహంపై పార్టీ అరుణపతాకాన్ని కప్పి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ జేత్రామ్ తండ్రి చంద్య కామ్రేడ్ దొరన్న నాయకత్వంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ తన తుది శ్వాస వరకు కూడా పార్టీలోనే కొనసాగాడని చంద్యా మరణాంతరం వారసత్వంగా తన చిన్న కుమారుడైన వెంకట్రాం పార్టీ సభ్యునిగా చేరి తన తుది శ్వాస వరకు పార్టీ సభ్యునిగా శాఖ కార్యదర్శిగా అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించాడు.తమ్ముడి వారసత్వంగా కామ్రేడ్ జేత్రామ్ కూడా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో సభ్యునిగా చేరి తన శక్తి మేరకు పార్టీలో పని చేస్తూ మండల,జిల్లా,రాష్ట్ర,ఢిల్లీలో నిర్వహించిన రైతాంగ పోరాటాల్లో అనేక ప్రజా పోరాటాలలో పాల్గొంటూ నిజాయితీగా పనిచేశాడు. నిరక్షరాసుడైన పార్టీలోఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తను నమ్ముకున్న రాజకీయాల కోసమే నిలబడ్డ వ్యక్తి జేత్రామ్ అని నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.కామ్రేడ్ జేత్రామ్ మరణం వారి కుటుంబానికే కాకుండా ఈ ప్రాంత విప్లవోద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నాం. కామ్రేడ్ జేత్రామ్ కు వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాం.ఈ సంతాప కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తోకల వెంకన్న,రామచంద్ర మురళి,తేజావత్ రామచంద్రు,బానోత్ బాలాజీ,తేజావత్ భక్స్య, లాకవత్ బద్రు. సక్రాం.రాముడు సపవట్ భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ రాక.

**-మండల రైతులు సమావేశానికి హాజరు కాగలరు**

**-మండల తాహాశీల్దార్ నాగరాజు**



**బయ్యారం, ఆగస్టు 1. ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రెవెన్యూకు సంబంధించిన సమస్యలపై,ఇతర వ్యవసాయ సాగు, యాంత్రీకరణ సాగు సలహాల సూచనల కొరకు రాష్ట్ర రైతు సంఘం కమిషన్ నాయకులు శనివారం మండలానికి వస్తున్నట్లుమండలతాహాశీల్దార్ాగరాజు,మండల వ్యవసాయ అధికారి రాంజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రైతులకు ఉన్న భూమీ సంబంధించిన సమస్యలపై సలహాలు సూచనలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ ధరణి కమిటీ సభ్యుడు వ్యవసాయ చట్టాల నిపుణులు,న్యాయవాది ఎమ్.సునీల్, రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి మండలంలోని బయ్యారం రైతు వేదికలో శనివారం సాయంత్రం 4 గంటలకు రైతులతో సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల రైతులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోగలరని తాహాశీల్దార్ కోరారు.

# బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు.

**- మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు.**



**బయ్యారం,ఆగస్టు 1. ప్రజా జ్యోతిః**భారత స్వాతంత్ర్య పోరాట దిగ్గజాలలో ఒకరైన బాల గంగాధర్ తిలక్ 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు మండల కాంగ్రెస్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వరరావు నివాళు లర్పించారు.ఆయన తెలివితేటలు, ధైర్యం స్వరాజ్యం అనే ఆలోచన ప్రజలను ప్రేరేపిస్తూనే ఉన్నాయని అన్నారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేయడానికి తిలక్ చేసిన ప్రయత్నాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఆయన తెలివితేటలు,ధైర్యం,న్యాయ భావం,స్వయం పాలన అనే ఆలోచన ప్రజలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయన్నారు.తిలక్ ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని ఎలా రేకెత్తించారో, స్వరాజ్యం మన జన్మహక్కు, దానిని నేను సాధించి తీరుతాను అనే నినాదాన్ని ఎలా ఇచ్చారో పెద్దినేని వెంకటేశ్వరరావు ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు.

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)**



**వెంకటాపురం ఆగస్టు 01 (ప్రజాజ్యోతి) :**భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కొమరం భీం విగ్రహ ఆవరణలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది.ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది వీరయ్య పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ విభజన వల్ల పార్లమెంట్ నియోజకవర్గం మహబూబాబాద్ వెళ్లిపోవడంతో మహబూబాబాద్ లో బంజారా సామాజిక వర్గానికి చెందిన వారే ఎంపీలు అవుతున్నారని అన్నారు.భవిష్యత్తులో ఎప్పుడు కూడా ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థుల పోటీ చేసే అవకాశం కనుచూపు మెరలో కనబడడం లేదని అన్నారు.గత ప్రభుత్వం బంజారా సామాజిక వర్గాన్ని ఆకట్టుకునేందుకు కొత్తగూడెం కేంద్రంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని,ఈ దేశంలో అన్ని వర్గాల కంటే ఆదిమ జాతులే వెనకబడిపోయారని ఐక్యరాజ్య సమితి సైతం స్పష్టం చేసిందని తెలిపారు.ఆదిమ జాతులు విద్యారంగంలో రాణించేందుకు భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల మంజూరు చేస్తే,భవిష్యత్ తరాలు పోలవరం లాంటి పెను విపత్తుల నుండి తమను తాము కాపాడుకునేందుకు న్యాయ కళాశాల ఎంతో కొంత ఉపయోగపడుతుందని సొంది వీరయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.భద్రాచలం కేంద్రంగా కళాశాల ఏర్పాటు చేయకపోతే,భవిష్యత్తులో ఆదివాసి సంఘాల ఐక్యతతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గోండ్వన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు ఉయిక శంకర్,ఆదివాసి నవనిర్మాణ వ్యవస్థాపక అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,కుంజ మహేష్,అదివాసి లాయర్ చింత సమ్మయ్య,మహిళా నాయకురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఏపీఎం గా వీర్ల వేణు బాధ్యతలు స్వీకరణ



**భీమదేవరపల్లి,ఆగస్టు01 (ప్రజా జ్యోతి):**నూతన ఏపీఎం గా వర్ధన్నపేట మండలం నుండి మండలానికి విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన వీర్లవేణు. శుక్రవారం మండలంలోని ఐకెపి కార్యాలయానికి విచ్చేసిన నూతన ఏపీఎంకు ఐకెపి సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి పూల బోకెను అందించారు.కొత్తగా వర్ధన్నపేట మండలం నుండి భీమదేవరపల్లి మండలం భరతమాత మండల సమాఖ్యకు ఏపిఎం గా విచ్చేసిన విర్ల వేణుకి సి సిలు , ఎంఎస్ ఓబిలు మండల సమాఖ్య సిబ్బంది స్వాగతం

## కంతుల సోమక్క కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి ఆగస్టు 01 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కంతుల సోమక్క గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆర్థిక సహాయం అందించినమాజీ టీపీసీసీ కార్యదర్శిబిల్లా సుధీర్ రేడ్డి.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాయపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్ మాజీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాయపర్తి పట్టణ తాజా మాజీఉపసర్పంచ్ ఎండి.మహమూద్ మండల నాయకులు ఎండి నయీమ్,రాయపర్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పీరాని ప్రవీణ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యమైన రైతు కుటుంబానికి అండగా నిలబడిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ.



**చెన్నారావుపేట ఆగస్టు 01(ప్రజా జ్యోతి):**
తన భూమిని తనకు తెలియకుండా వేరొకరి పేరు పై పట్టా చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధు లైన అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డిని కలిసిన రైతు కూససుదర్శన్. స్పందించిన లోకయుక్త కు కృతజ్ఞతలు తెలిపిన రైతు కూస సుదర్శన్.చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన సామాన్యమైన రైతు కూస సుదర్శన్ కు అండగా నిలబడిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ. ఈ సందర్భంగా తన భూమి తనకు తెలియకుండానే వేరొకరిపై పట్టా చేశాదని అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని తాను వికలాంగుడని కావున అధికారులు పరోక్షంగా ఉన్న వ్యక్తులకు సపోర్ట్ చేస్తు ఉన్నారని ఆరోపణలు చేస్తు తమ వద్దకు పోగా తను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా కమిటీని సంద్రించగా జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి వెంటనే స్పందించి లోకాయుక్తకు సమాచారం అదగగా గతంలో రెండుసార్లు హాజరైన గత ప్రభుత్వంలో న్యాయం జరగలేదు అప్పటి న్యాయమూర్తి తనకు న్యాయం చేయలేదని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ స్పందించిన లోకాయుక్త కు కృతజ్ఞతలు తెలిపిన రైతు కూస సుదర్శన్. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ లో ప్రస్తుతం న్యాయం జరుగుతుందని నమ్మకంతో కూస సుదర్శన్ అనే రైతు లోకాయుక్తకు కృతజ్ఞతలు తెలిపారు. లోకాయుక్త స్పందించి నా తీరుపై వరంగల్ సమాచార హక్కు పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి సమాచార పరిరక్షణ కమిటీ జిల్లా ప్రతినిధులు వరంగల్ ఇన్చార్జి పూర్ణ కుమార్ వరంగల్ లీగల్ సర్వీస్ అథారిటీ ప్రముఖ లాయర్ మహమ్మద్ రహీముద్దీన్ ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి వరంగల్ యూత్ కన్వీనర్ సాధ బోయిన రాజు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గూగుల్ రవీందర్ నాయక్ నెక్కొండ మండల అధ్యక్షుడు అనిల్ నాయక్ దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడేపు అమరేందర్ లకు కృతజ్ఞతలు తెలిపిన రైతు సుదర్శన్ కూస.

## కాలనీ ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేర్చిన దాత కృష్ణ చైతన్య.

**హర్షం వ్యక్తం చేస్తూ చైతన్య కి కృతజ్ఞతలు తెలిపిన కాలనీ మహిళలు, గ్రామ ప్రజలు.**



**చెన్నారావుపేట ఆగస్టు 01( ప్రజా జ్యోతి):**
గత 50 సంవత్సరాల నుండి చెన్నారావుపేట కాలనీలో పోచమ్మ గుడి వద్దకు మహిళలు బోనాలతో వెళ్లాలంటే అట్టి దారికి వెలుతురు లేక మహిళలు, ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు ఒక ప్రక్క వాన పడుతుండగా రోడ్డు బురద మాయమై వెలుతురు లేక అట్టి దారి గుండా వెళ్లడానికి నాన్న ఇబ్బందులు పడేవారు ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ సిబ్బందిని లైట్లు పెట్టమని గ్రామస్తులు వేడుకొనేవారు అలాగే గ్రామంలోని ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు కూడా తాత్కాలికంగా ఆ ఒక్కరోజు మందం లైట్లు ఏర్పాటు చేసేవారు ఇలాంటి పరిస్థితుల్లో ఇట్టి ఇబ్బంది ఉన్నదని ఫ్రెండ్స్ యువజన సంఘం సభ్యులు మరియు గ్రామ పెద్దలు ప్రజలు సామాజిక సేవకుడు బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించగా చైతన్య గారు వెంటనే స్పందించి పెద్ద మనసుతో పూర్తిస్థాయి పోల్స్, వైరింగ్ అయ్యేంతవరకు ఐరన్ పోల్స్, లైట్స్, కరెంటు వైర్ అందిస్తానని ముందుకు వచ్చి అట్టి సామాగ్రిని నేడు గ్రామ పెద్దలు, ఫ్రెండ్స్ యువజన సభ్యుల ఆధ్వర్యంలో పోచమ్మ గుడి వద్ద గ్రామస్తులకు అందించడం జరిగింది అనంతరం గ్రామ పెద్ద బర్ల దేవదాసు మాట్లాడుతూ ఇట్టి విషయమై శాశ్వత పరిష్కార నిమిత్తం విద్యుత్ ఐరన్ పోల్స్, వైరు, ట్యూబ్ లైట్స్ అందించిన దాతకు అలాగే గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి తన వంతు సహాయంగా తప్పకుండా సహాయం చేసే వారిని ప్రజల సమస్యల్లో నోట్లో నాలుకలాగా ప్రజల పక్షాన ఉంటూ అనేక సామాజిక కార్యక్రమాలు సహాయాలు అందించిన కృష్ణ చైతన్య కి కాలనీ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాము భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి గ్రామ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్, గ్రామ పెద్ద బర్ల దేవదాస్, కన్నం ప్రభాకర్, నర్మెట సాంబయ్య సాదు నర్సింగ రావు,బొమ్మకంటి రాజు, ఆకులపెల్లి ఉప్పలయ్య,సాధు రాజు, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షుడు జంగిలి రాజేష్, బొరెపాక నవీన్, లక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- అధికారులు పారిశుద్ధ్యం, తాగునీటి, విద్యుత్ సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి, మేయర్ సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి 15,16,17 డివిజన్ల పురోభివృద్ధిపై సమీక్ష




**వరంగల్ సిటీ, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):**
పలు పథకాల కింద చేపట్టి కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా లోని మేయర్స్ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి లతో కలిసి జిడబ్ల్యుఎంసి పరిధిలోని పరకాల నియోజకవర్గ 15,16,17 డివిజన్లలో అభివృద్ధి పనుల పురోగతి, పారిశుద్ధ్యం నిర్వహణ, మంచినీటి, విద్యుత్ సరఫరాకు సంబంధించిన పలు సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టాంప్ డ్యూటీ నిధులతో మూడు డివిజన్లో సుమారు 727 లక్షల రూపాయలతో 32 అభివృద్ధి పనులు చేపట్టగా అందులో దాదాపు కోటి రూపాయల వ్యయంతో 18 పనులు పూర్తయినాయని, కోటి రూపాయల వ్యయంతో కొనసాగుతున్న రెండు అభివృద్ధి పనులు తుది దశకు చేరుకున్నాయని, మిగిలిన పనులకు వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రణాళికబద్ధంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు జరగాలని, మురుగు కాలువలలో పూడికలు తీయడంతోపాటు, చెత్త సేకరణ, ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమలు ప్రబలకుండా ఆయిల్ బాల్స్ వేయడం జరగాలన్నారు. డివిజన్లలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ నీటి ప్రెషర్ వల్ల నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలన్నారు. స్వచ్ఛమైన మంచినీటిని అందించుటకు ట్యాంకులు ఎప్పటికపుడు శుభ్రం చేస్తూ వాటి వివరాలు ఆయా ట్యాంకులపై ప్రదర్శించాలన్నారు. గాడిపల్లి లో మంచినీటి పైప్లైన్ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. బల్దియాకు సంబంధించిన వార్డ్ ఆఫీసర్, పారిశుద్ధ్య, మంచినీటి సరఫరా, విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు, బల్దియా టోల్ ఫ్రీ నెంబర్లుమూడు డివిజన్లోని ఈ 11 గ్రామాల కూడలిల గోడలపై ప్రదర్శించాలని, ఏమైనా సమస్య ఉత్పన్నమైతే ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులను సంప్రదించి పరిష్కరించుకోవచ్చునని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్షిస్తూ 404 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించగా అందులో 296 మంది లబ్ధిదారులకు మంజూరు చేయగా, మిగిలిన 108 ఇళ్లను త్వరితంగా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ధర్మారంలో మహిళల కొరకు నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ లోని 66 డివిజన్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్ట్ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జ్ ఎస్ ఈ, సి పి ఒ మహేందర్, రవీందర్ రాధాకర్, ఉప కమిషనర్ ప్రసన్న రాణి, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏపీఎంల నూతన కార్యవర్గం ఎన్నిక

**- సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాజీర్**

**వరంగల్ సిటీ, ఆగస్ట్01(ప్రజాజ్యోతి):**తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులుగా వరంగల్ డిఆర్డిఏలో నియామక ఆర్డర్ పొందిన నూతన ఏపీఎం లు అందరూ శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఏ. రాజీర్, ప్రధాన కార్యదర్శిగా ఏ సుధాకర్, కోశాధికారిగా రంగు కిరణ్ కుమార్, ఉపాధ్యక్షునిగా సారయ్య, సహాయ కార్యదర్శిగా రాజకుమార్, ముఖ్య సలహాదారులుగా ముఖ్యర ఈశ్వర్ లను ఉద్యోగులు నియమించుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజీర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి బాధ్యత విధంగా పనిచేస్తానని తెలిపారు. అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉద్యోగుల అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గ సభ్యులందరూ డిఆర్డిఓ కౌసల్య దేవి అడిషనల్ డిఆర్డిఓ లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణాచారి, రమేష్, రాజు, రమాదేవి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టు దామెర రాజేందర్ పై పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలి

**- ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్**

**- కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టు యూనియన్ నేతలు**

**వరంగల్ సిటీ, ఆగస్టు 01(ప్రజాజ్యోతి):**సీనియర్ జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఇటీవల ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడుతాడి బాపురావు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ తదితరులు గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. జర్నలిస్టు దామెర రాజేందర్ పై ఐనవోలు పోలీసులు పెట్టిన తప్పుడు కేసు వివరాలను వారు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాజేందర్ గతంలో దాదాపు పదేండ్లు వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని, ఐనవోలు తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై రాజేందర్ పత్రికలో వరుస కథనాలు ప్రచురించారని తెలిపారు. దీనిని మనసులో పెట్టుకున్న ఐనవోలు తహశీల్దార్ రాజేందర్ పై కుట్రపన్ని పథకం ప్రకారం ఓ యూ ట్యూబర్ సహాయంతో పోలీసులతో కుమ్మక్కై కావాలని తప్పుడు కేసు నమోదు చేయించి జైలుకు పంపించారని ఆరోపించారు. నీతి, నిజాయితీతో వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై ఇలాంటి తప్పుడు కేసులు పెట్టడం సరైంది కాదని అన్నారు. కావాలని ఒకరిద్దరు రాజేందర్ పై సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, తప్పుడు ప్రచారాలు చేస్తున్న యూట్యూబర్ ను వదిలేసి ఏ తప్పు చేయని జర్నలిస్టు రాజేందర్ పై పోలీసులు అక్రమంగా కేసు బనాయించి వేధిస్తున్నారని అన్నారు. ఈ కుట్రపూరిత అక్రమ కేసు వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టురాజేందర్పై పోలీసులు పెట్టిన కేసును ఉపసంహరింపజేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన భూములు, ప్లాట్ల అక్రమ రిజిస్ట్రేషన్ లపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జర్నలిస్టులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులకు బాధ్యులైన ఐనవోలు తహశీల్దార్, ఎస్ ఐలను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి జర్నలిస్టు దామెర రాజేందర్ పై అక్రమ కేసు తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొలమాని గోపాల్, పాలడుగుల సురేందర్, సభ్యులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 09 ప్రపంచ ఆదివాసీ దినోత్సవన్ని విజయవంతం చేద్దాం -తుడుం దెబ్బ

**కొత్తగూడ ఆగస్టు 1ప్రజాజ్యోతిః**

కొత్తగూడ : ప్రపంచ దేశాలన్నీ నడుం కట్టి ఆదివాసి సంరక్షణకు కృషి చేయాలని ఆదివాసిలకు స్వయం నిర్ణాధికార హక్కు ఉండాలని స్వేచ్ఛగా జీవించాలని సంస్కృతి సంప్రదాయాలు హక్కులు చట్టాలు భాషలు కాపాడుకోవాలని గిరిజనేతరులు ఏజెన్సీలో అక్రమంగా అతిక్రమించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునే హక్కు ఆదివాసి అభివృద్ధి కోసం తను నివసించే ప్రాంతంలో ఉండే ప్రకృతి వనరులైన అడవులు నదులు ఖనిజాలు అటవి ఫలశియాన్ని వినియోగించుకునే హక్కులను రక్షించుకొనుటకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతుంది.ఆదివాసి హక్కుల పరిరక్షణ కోసం ఈ దినోత్సవం నిర్వహించాలని 1994 లో ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఈ సందర్భంగా సమావేశమైన ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడెం మండలంలో ఉన్నటువంటి ప్రతి ఆదివాసి గ్రామ%శీ% లో దొర పటేళ్లు, యువత యువకులు,మహిళలు, ఉద్యోగులు, గ్రామస్తులు ప్రజా ప్రతి నిధులు పార్టీలకు అతీతంగా తమ గ్రామంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని ఆదివాసీ జెండా ఎగరవేయాలని ఆదివాసీల హక్కులు, చట్టాలు,సాంస్కృతి సంప్రదాయాల కోసం పోరాడి అమరులైన ఆదివాసీ పోరాట యోధుల్లను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.కొత్తగూడ మండల కేంద్రంలో భారీ ఎత్తున కొమ్ము కోయ,గుస్సాడి, దింసా ఆదివాసీ సంప్రదాయ నృత్యలతో ర్యాలీ అనంతరం “కుంమ్ర%శీ% భీం” విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ తరువాత సభ నిర్వహించడం జరుగుతుంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం “ప్రపంచ ఆదివాసీ దినోత్సవం” కీ 20 కోట్లు కేటాయించలని డిమాండ్ చేశారు. ఇంకా నాయకులు మాట్లాడుతూ.1982 సంవత్సరంలో ఆగస్టు 9న జెనీవాలో అటవీ వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఆగస్టు 09న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరపాలని నిర్ణయించింది.ఆదివాసుల కోసం కూడా ఒకరోజు ఉండాలని ఐక్య రాజ్య సమితి ని కమిటీ కోరగా ఆదివాసుల సంరక్షణ చట్టాలకు ఐక్య రాజ్య సమితి ఆమోదం తెలిపింది ఈ కమిటీ 1994 నుండి 2014 వరకు 10 సంవత్సరాల పాటు ప్రపంచవ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించి 1994 నుండి 2014 వరకు ఈ మధ్య కాలాన్ని ఆదివాసుల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం గ ప్రకటించింది. ఐక్య రాజ్య సమితి అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 70



దేశాలలో 5 వేల తెగలకు చెందిన 40 కోట్ల ఆదివాసి జనాభా ఉంది. 7వేల భాషలు మాట్లాడతారు. మనదేశంలో 750 ఆదివాసి తెగలు 92 శాతం వరకు అటవీ ప్రాంతాలలో నివసిస్తారు మన రాష్ట్రంలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న తెగలు కోయ,గోండ్, నాయక్ కోడ్,కొలం, పర్ధన్, చెంచు, అంద్, బిల్,తోటి మొదలగు ఆదిమ తెగలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలు వ్యవసాయం, వేట, అటవీ ఉత్పత్తులు జిగురు,ఇప్పపువ్వు, ఇప్పగింజలు, ముష్టి గింజలు, చిల్లగింజలు,తునికి ఆకు, చింతపండు,తేనే,చిగురు, విస్తారాకులు, కలప మొదలగు అటవీ ఉత్పత్తులను పై ఆధారపడి జీవిస్తున్నారు. అంతర్జాతీయంగా ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలువిద్య,ఉద్యోగం,ఆరోగ్యం,భూమి,సంస్కృతిసంప్రదాయాలపై హక్కుల పరిరక్షణ వంటి అంశాలు ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభ 1993 సంవత్సరంలో అన్ని దేశాల ఆదివాసిలను రక్షించాలని ఈ కమిటీ విశ్లేషించి 1994 నుంచి 2014 సంవత్సరం వరకు “ఆదివాసి ల అభివృద్ధి కాలంగా”నిర్ణయించింది. ఈ దినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదివాసీలు ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ న్ని జరుపుకొని సభలు సమావేశాలు నిర్వహించి ప్రజల్లో ఆదివాసుల హక్కుల గురించి అవగాహన కలిగిస్తారు.

ఆదివాసులు అండగా నిలిచిన వారిని స్మరిచ్చుకుంటారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ఆగబోయిన రవి, ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ధనసరి రాజేష్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింహా రావు, పూనెం సందీప్ దొర తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు, ఆదివాసీ ఉద్యోగ సంఘం సిద్ద బోయిన బిక్షం ఏటీఎం జిల్లా అధ్యక్షులు, పెనక ప్రభాకర్ ఏటిఏ జిల్లా ఉపాధ్యక్షులు, ఆదివాసీ సంఘాల నాయకులు కంగాల నాగేశ్వర్ రావు, అలెం జ%శీ%పయ్య,సిద్ద బోయిన లక్ష్మీ నారాయణ, పుల్స%శీ% మునేష్, ఇర్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ప్రతి కార్యకర్త సిద్ధాంతం కోసం పనిచేస్తాడు

**- పార్టీలో మండల అధ్యక్షుని పాత్ర కీలకం- మండల అధ్యక్షులు పార్టీని బలోపేతం చేయాలి**

**- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని లూటి చేస్తుంది**

**- రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి**

**వరంగల్ సిటీ, ఆగస్టు01(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల అధ్యక్షుల ప్రశ్నిక్షణ శిభిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజరింగ్ కళాశాలలో రెండవ రోజు తొమ్మిది జిల్లాల మండల అధ్యక్షుల శిక్షణ తరగతులను అభయ్ పాటిల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎన్నికల ప్రభారీ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతులలో రెండవ రోజు ఐదు కాలంశాలు శిక్షణ ఇచ్చారు. అభయ్ పాటిల్ ఎన్నికల నిర్వహణ, ఎన్నికల వ్యూహం అనే అంశం పై శిక్షణ ఇచ్చారు. నాల్గవ కాలంశం దుగ్యాల ప్రదీప్ కుమార్ మన కార్యాచరణ పద్ధతి, సమావేశాలు, పర్యటనలు సమన్వయము, సంభాషణ, సర్వవ్యాపి, ఆలోచన అనే అంశం పై మాట్లాడారు. ఐదవ కాలంశంలో డా ఎస్ ప్రకాశరెడ్డి, ప్రకాష్ బాబు వీరు మీడియా, సోషల్ మీడియా, మన నరేటివ్, వాట్సాప్ గ్రూప్, సరల్ యాప్, నమో యాప్,




అనే అంశం ల పై శిక్షణ ఇచ్చారు. ఆరవ కాలంశం గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గ్రూప్ చర్చ, మండలలో కార్యాచరణ ప్రణాళిక పై శిక్షణ ఇచ్చారు. ఏడవ కాలంశం చంద్రశేఖర్ తీవారి బిజెపి రాష్ట్ర సంస్థగత ప్రధాన కార్యదర్శి కార్యకర్త భావన, మండల అధ్యక్షుని పాత్ర, స్వశక్తి మండల సంకల్పం అనే అంశాల పై మండల అధ్యక్షులు కు దిశ నిర్దేశం చేశారు. ఈ శిబిరంలో ఎం ధర్మారావు జాతీయ కౌన్సిల్ సభ్యులు, డా విజయ రామారావు, వన్నాల శ్రీరాములు, ప్రశిక్షణ తరగతుల కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రావు, క్రాంతికుమార్, కొండేటి శ్రీధర్, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, డా విజయ చందర్ రెడ్డి, తొమ్మిది జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

# బిట్స్ పాఠశాలలో మాక్ పోలింగ్.





**పరకాల, ఆగస్టు 01, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని బిట్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ పిండి యుగేందర్ ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్ల సందడి బిట్స్ పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించి తద్వారా ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా మాక్ పోలింగ్ లో పాల్గొన్నారు. పాఠశాల ఎస్ పి ఎల్, ఏ ఎస్ ఈ ఎల్ గా విద్యార్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా ఉంటూ అభ్యర్థులకు గుర్తులను కేటాయించి విద్యార్థులందరినీ ఉత్సాహంగా మాక్ పోలింగ్ లో పాల్గొనేటట్లు చేశారు. విద్యార్థులు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం చాలా బాగుందని తెలియజేశారు . మాక్ ఎలక్షన్ లో భాగంగా గెలుపొందిన ఎస్ పి ఎల్ గా సూర.చాందిని, ఏ ఎస్ పి ఎల్ గా తంగళ్ళపల్లి, యశస్విని అభ్యర్థులను బిట్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తూ ఓటు రాజ్యాంగం కల్పించినటువంటి హక్కు అని భవిష్యత్తులో ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ముఖ్య ఎన్నికల అధికారిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 01, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని పీఎంశ్రీ తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్, విద్యార్థుల రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఎఫ్ఆర్ఎస్ విధానంలో నమోదు చేస్తున్న విద్యార్థుల అటెండెన్స్ కలెక్టర్ పరిశీలించారు. తనిఖీలలో భాగంగా పలు తరగతి గదులను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠ్య, రాత పుస్తకాలు అందాయా అని, క్లాసులు బాగా చెబుతున్నారా, భోజనం ఎలా ఉంటుంది, ప్రిపరేషన్ ఏ విధంగా ఉంటుందని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ విధానంలో హిందీ క్లాసును నిర్వహిస్తుండగా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్ తో పాటు అక్కడి పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ చేసిన కూరగాయలను పరిశీలించారు. గురుకుల విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాల గురించి క్యాటరింగ్ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను ఏ విధంగా ఉన్నాయని తనిఖీ చేశారు. కూరగాయలు, ఇతర నిత్యావసరాలు బాగుండాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల, కళాశాలకు సంబంధించిన వివిధ అంశాల గురించి ప్రిన్సిపల్ రౌతు అజయ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. **శాలపల్లిలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్.** వేలేరు మండలం శాలపల్లి లోని ఎంపీపీఎస్ పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. తరగతి గదిలో ఉపాధ్యాయురాలు బోర్డుపై పాఠ్యాంశానికి సంబంధించిన విషయ వివరాలను విద్యార్థులతో చదవమని చెప్పగా విద్యార్థులు చదివారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బాగా చదువుతున్నారని, మధ్యాహ్న భోజనం చేశారా అని కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. పాఠశాల మొత్తం విద్యార్థుల సంఖ్యను ఉపాధ్యాయురాలిని అడిగి తెలుసుకుని పాఠశాలకు సంబంధించిన పలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. **ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన.** శాలపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పూర్తయి ప్లాస్టరింగ్ పనులు సాగుతుండగా కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల సంఖ్యను అడిగి తెలుసుకుని వారి శారీరక బరువు, ఎత్తు ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి ఎంతమంది గర్భిణీలు వస్తుంటారని, వారికి పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నారా అని కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బరువు పెరిగే విధంగా బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, ఎంపీఓ భాస్కర్, ఆర్ఐ సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాజాత.



**నల్లబెల్లి,ఆగస్టు 1( ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, డీపీఆర్ఓ సూచనలో భాగంగా శుక్రవారం మేడేపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత పరిసరాల పరిశుభ్రత పై కళాజాత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీఎస్ఎస్. నర్సంపేట టీం లీడర్ నెల్లూట్ల సుమన్ మాట్లాడుతూ. ఈగలు దోమలు పెరగకుండా ఇంటిముందు సైడ్ కాలువలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చిన్న దోమ కాటు వల్ల చేట్టంత మనిషి చనిపోవడం జరుగుతుంది. కాబట్టి ప్రజలు డయేరియా ఫైలేరియా చికెన్ గున్య డెంగ్యూ జ్వరాలు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాల్సిందిగా, చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తకుండీలో వేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ వర్షాకాలంలో నిల్వ ఉన్న నీటిలో ఈగలు దోమలు గుడ్లు పెట్టి మనల్ని సాయంకాలం ఇండ్లలో కుట్టడం మూలంగా ప్రజలంతా కూడా విష జ్వరాల బారిన పడి దావకానల చుట్టూ తీరగడం జరుగుతుంది కాబట్టి అందరూ జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తాళ్ల సునీల్ నెల్లుట్ల సుమన్ యోచన.పడిదం రాజేందర్. గాదేపాక బాబు. బరిగెలరవీందర్. గ్రామస్తులుప్రశాంత్. భాస్కర్. నవీన్. శంకర్. గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుమారస్వామి



**పాలకుర్తి ఆగస్టు01/ ప్రజా జ్యోతి /** బడుగు బలహీన వర్గాల పేదల పక్షాన నిలిచే టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదని మాట్లాడే ముందు మీ స్థాయి ఏంటో తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎరగాలి కుమారస్వామి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ, ఝాన్సీ రెడ్డిని జడ్పీటీసీ గా నిలబడమని అడుగుతున్న నాయకులు మీ ఎర్రబెల్లి ఎక్కడ నిలబడుతాడో ముందు అడిగి తెలుసు కోవాలని చిల్లర ప్రచారాలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకే ఈ చిల్లర ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు . మీరు చేసే ప్రచారాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, దమ్ముంటే మీ ఎర్రబెల్లిని జడ్పీటీసీ గా నిలబడి గెలవమని సవాల్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం కోసం మీరు చేసే జిమ్మిక్కులు ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అన్నారు. బిఆర్ఎస్ నాయకులు స్థాయికి మించి మాట్లాడితే మంచిదని, అత్త కోడళ్లను తిడితే ప్రజలు చెప్పుతో కొట్టే రోజు వస్తుందన్నారు. ఝాన్సీ రెడ్డి భారత దేశ పౌరసత్వం గురించి మాట్లాడే స్థాయి మీకు లేదని, మీరు ఎన్నికల ముందు చేసిన జిమ్మిక్కులు అన్ని ప్రజలకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కమ్మగాని నాగన్న, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మదార్, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, జలగం కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఇలేష్ యాదవ్, బొమ్మగాని భాస్కర్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, పెనుగొండ రమేష్, పన్నీరు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏపిఎం మంజుల ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**టేకుమట్ల ఆగస్టు 01 ప్రజాజ్యోతి న్యూస్:**
టేకుమట్ల మండల ఇందిరా క్రాంతి మండల సమైక్య నూతన ఏపిఎం గా ఎన్నికైన చిలువేరు మంజుల ను సన్మానించిన మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్. ఈ సందర్భంగా వారిని శాలువాకప్పిసన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసినారు.వారు మాట్లాడుతూ నిరుపేద మహిళ సంఘాలను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నా%శీ%పెల్లి వీరేశం, మండల ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోన్నం సాంబయ్య,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,బోనగిరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖలో డైరెక్టర్ గా
## :-చల్లా నారాయణరెడ్డి

**కొత్తగూడ ఆగస్టు 1ప్రజాజ్యోతి:** సీనియర్ నాయకుడిని గుర్తించిన మంత్రి సీతక్క మహబుబాబాద్ జిల్లా :రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా చల్లా నారాయణ రెడ్డి నియమిస్తూ నట్లు ప్రకటించారు.పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,కొత్తగూడ మండలం సాధిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన చల్ల నారాయణ రెడ్డి మొదటి నుండి పార్టీ కి పలు రకాలు గా సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి పంచాయతీ రాజ్ డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క లకు నారాయణ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి





**భీమదేవరపల్లి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):** వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు ప్రవీణ్ రెడ్డి. శుక్రవారం మండలంలోని చంటయ్యపల్లి గ్రామానికి చెందిన గురువారం మంజుల మహేందర్ రెడ్డి కుమార్తె వివాహం రెడ్డి ఫంక్షన్ హాల్ మడికొండ గ్రామం నందు జరగగా హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి విచ్చేసి నూతన వధూవరులని ఆశీర్వధించి నూతన జంటకి శుభాకాంక్షలు అందించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారులను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి

### -సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం

**పాలకుర్తి ఆగస్టు01/ ప్రజా జ్యోతి /**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూస్వాములను, పెత్తందారులను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కామ్రేడ్ కాచం కృష్ణమూర్తిని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం అన్నారు శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహం వద్ద కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ భూ పోరాటం, దొడ్డి కొమురయ్య నేలకొరిగిన తర్వాత కృష్ణమూర్తి కార్యాచరణ ముమ్మర మైందని వారన్నారు. బాంచన్ దొర కాల్మొక్త బక్కచిక్కిన పేదలతో బంధువులు పట్టించి దొరలను జాగిందారలను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాల ప్రజలను విముక్తి చేసి కూలి పోరాటాలకు నాయకత్వం వహించి గ్రామీణ పేదలకు వ్యవసాయ కూలీలకు అండగా నిలిచిన కామ్రేడ్ కృష్ణమూర్తి అని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని కల్పించి 600 రూపాయలు కూలివ్వాలన్నారు. నేటితరానికి కృష్ణమూర్తి జీవితం ఆదర్శమని. వారు నడిచిన పోరుబాటలో ప్రజలను చైతన్యం చేస్తూ కష్టజీవుల రాజ్య స్థాపన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏనుగతల రాజు, సారయ్య అబ్బాస్, సమ్మయ్య, సందీప్, వెంకటమ్మ, అమరేశ్వరి, వెంకన్న, సోమక్క తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 01:**
గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆరోగ్య కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు. నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా నాణ్యత పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలా పని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగి తెలుసుకుని ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల్వపల్లి నుండి ఇసుక తెస్తున్నట్లు పిడి తెలిపారు. అనంతరం ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పశువుల చికిత్స కు వచ్చిన రైతులతో వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు స్టాకు ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు. పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడిని సూచించారు. ఈ సందర్భంగా గొర్రెల వైద్య సేవలకు వచ్చిన రైతు జిల్లా కలెక్టర్ కు గొర్రె పిల్లను బహుకరించారు. వ్యాధులతో బాధ పడే ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలతో మేరకు క్రమం తప్పక మందులు వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గణపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలతో సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీ పేరేంటి అని గట్టయ్యను అడిగి తెలుసుకుని ఏమి సమస్య ఉంది, వైద్యులు మంచిగా చూశారా లేదా మందులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ అనే మహిళతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తేలు కుట్టినందున వైద్య సేవలకు వచ్చానని తెలుపగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని సూచించారు. ఓపి రిజిస్టర్, స్టోర్ రూము ను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల నిల్వలు పరిశీలించారు జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అవసరం మేర తీసుకోవాలని సూచించారు. ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్ పరిశీలించారు ఇప్పటి వరకు ఎంత మంది రైతులు యూరియా తీసుకున్నారని వివరాలు అడుగగా 13 మంది రైతులకు 30 బస్తాలు యూరియా ఇచ్చామని తెలిపారు. ఎరువులు, విత్తన దుకాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములను పరిశీలించారు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూ భారతి దరఖాస్తులు. పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. నోటీసు లు జారీ, విచారణ ప్రక్రియ, దరఖాస్తులు తిరస్కరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సందర్శనలో కార్యాలయానికి వచ్చిన వయోవృద్ధునితో ఏ సమస్య కొరకు వచ్చారని అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

